జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
## తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 25-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 174 పేజీలు: 8 వెల : రూ.7



* ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు అడుగడుగునా జననీరాజనం * గజమాలతో సన్మానం * నియోజకవర్గంలో భారీ ర్యాలీ * కార్యకర్తలు, ప్రజలకు అండగా ఉంటా * తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారు * ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్



# విప్‌రీతాభిమానం

**సోంపేట, నవంబర్ 25 (వార్త):** ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ తొలిసారి నియోజకవర్గంలో సతీమణి నిలోత్పలతో ఆదివారం అడుగుపెట్టారు. అశోక్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఎక్కడికక్కడ గజమాలతో సన్మానించారు. జాతీయ రహదారి పొడవునా ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అభిమానం చాటుకున్నారు. కొర్లాం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం 11 గంటలకు అడుగుపెట్టడంతో అప్పటికే నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున చేరుకున్న టీడీపీ కార్యకర్తలు, కూటమి పార్టీల అభిమానులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో చేరుకొని ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు బైక్ ర్యాలీతో బేసి, బారువ జంక్షన్ మీదుగా సోంపేట వరకు ముందుకుసాగారు. కొర్లాం నుంచి సోంపేట పట్నం వరకు, లక్కవరం, పలాసపురం, బెంకిలి, జింకిభద్ర గ్రామాలకు చెందిన అభిమానులు, కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో రోడ్డుకు చేరుకొని అఖండ స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి కవిటి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, బారువ టిడిపి సీనియర్ నాయకుడు మడ్డు కుమార్, యువత పాటు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనపై నమ్మకం పెట్టి ఈ బాధ్యతను అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము కాకుండా కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ పదవి తనను మరింతగా బాధ్యత పెంచిందని తెలిపారు.



## ప్రభుత్వ రంగ సంస్థలను..
# పోరాటాలతోనే కాపాడుకోవాలి




5లో

* జనవరి 5 నుంచి కాకినాడలో స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు * యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు * వ్యవస్థ కోసం సంఘాలు అవసరం * జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య * హరిపురంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు * ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు * పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయులు

## సండే సందడి

* తీరం జనసంద్రం
* ఇసుక తిన్నెలపై కేరింతలు
* అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు

**వజ్రపుకొత్తూరు/సంతబొమ్మాళి, నవంబర్ 24 (వార్త):** జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలన్నీ ఆదివారం జనసంద్రంగా మారింది. భావనపాడు, శివ సాగర్ బీచ్, కళింగపట్నం, మొగదాలపాడు తదితర ప్రాంతాలు కిటకిటలాడాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో పిక్నిక్ హంగామా సంతరించుకుంది. సముద్రానికి ఆనుకొని ఉన్న తోటల్లోనూ వంట వార్పులు చేసుకొని కుటుంబం సమేతంగా వనభోజన కార్యక్రమాలు చేసుకున్నారు. యువత ఇసుక తిన్నెల్లో కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ సముద్ర స్నానాలు చేసి సరదగా గడిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మెరైన్ పోలీసులు తీరంగా గస్తీ కాశారు. పెద్ద ఎత్తున వాహనాల్లో జిల్లావాసులు తీరం వైపు రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాం అయింది. ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు నానాతంటాలు పడ్డారు.



## అయ్యప్ప భక్తులకు శుభవార్త

* 1 నుంచి సిక్కోలు టు కొల్లంకు ప్రత్యేక రైలు * రైలు మంజూరయ్యేలా కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
* హర్షం వ్యక్తం చేసిన జిల్లాకు చెందిన దీక్షాధారులు

5లో

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# టీడీపీ సీనియర్ నాయకుడు కొర్నాన మృతి



**మందస, నవంబర్ 24(వార్త):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొర్నాన భాస్కరరావు మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు కొర్నాన నాగేశ్వరరావు, మురళి ఉన్నారు. మందసలోని సెగిడి వీధికి చెందిన భాస్కరరావు గౌతు కుటుంబానికి వీర విధేయుడు. భాస్కరరావు మృతిపై తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం భగవంతుడు ఇవ్వాలని కోరారు.

# చలో విజయవాడకు తరలిరండి

**కాశీబుగ్గ, నవంబర్ 24(వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా డిసెంబర్4న జరిగే చలో విజయవాడను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు కోరారు. బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో ఆదివారం వారు విలేఖరులతో మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కును కాపాడుకోవాలని కోరారు. జార్ఖండ్ ఎన్నికల్లో గెలిచిన తమ పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రజలు, ప్రజాస్వామికవాదులు మేధావులు, యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ సభ్యులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు, దుష్యంత్, అప్పారావు, కామేశ్వరరావు, అప్పయ్య, ఈశ్వరమ్మ, కామ్రేడ్ శ్రీను, కామ్రేడ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అపార్‌తో విద్యార్థులకు అష్టకష్టాలు

**పలాస, నవంబర్ 24(వార్త):** అపార్ ఐడీతో విద్యార్థులకు తీరని కష్టాలు ఎదురవుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ రవి ఆవేదన వ్యక్తం చేశారు. కాశీబుగ్గ సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్-వన్ స్టూడెంట్ నినాదంతో దేశవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రేషన్ (అపార్) పేరిట జారీ చేస్తున్న కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.




ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఉన్న ఆధార్ కార్డులో తప్పులను వేగంగా సరిచేయాలని కోరారు. స్కూల్ రికార్డుల్లో జన్మదిన తేదీల్లో మార్పులు, చిన్నపాటి అక్షర దోషాలు మార్పునకు అవకాశం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థలు జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రాల్లో విద్యార్థులు ఇంటి పేర్లు పూర్తి పేర్లు నమోదు కాకపోవడం, చిన్న, చిన్న అక్షర దోషాల తదితర సమస్యలను సరి చేసేందుకు విద్యార్థులు సంఖ్యకు తగ్గట్టు ఆధార్ నమోదు కేంద్రాలు లేకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు. బర్త్ సర్టిఫికెట్ కావాలంటే వీఆర్వోలు వేలాది రూపాయలు విద్యార్థి తల్లిదండ్రుల వద్ద వసూలు చేస్తున్నారని వాపోయారు. దీనిపై తక్షణమే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, జీవన్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ..

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తమ్మినాన

**మందస, నవంబర్ 24(వార్త):** ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా మందస మండలంలోని మఖరజోల గ్రామానికి చెందిన తమ్మినాన చందనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. సంఘం వ్యవస్థాపకుల్లో చందనరావు కూడా ఒకరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి, బాధ్యత, భవిష్యత్ నినాదంతో సంఘం స్థాపించామని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ బడుల పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఉపాధ్యాయులకు హక్కులు, బాధ్యతలు రెండు కళ్లు లాంటివని హక్కుల కోసం పోరాడుతూ, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిద్దాం అన్నారు. ప్రభుత్వం పని వేళలు పెంచాల్సిన అవసరంలేదన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించి బోధనకు పరిమితం చేస్తే ఉన్న పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పీఆర్సీ ఆలస్యమవుతున్నందున మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. నూతన కార్యవర్గం వివరాలను ప్రకటించారు. అధ్యక్షునిగా సప్పటి మల్లేసు(ఇచ్ఛాపురం), కార్య నిర్వాహక అధ్యక్షునిగా మేడిశెట్టి సాయిరాజ్ (జలుమూరు), సహాధ్యక్షునిగా నెమలిపురి విష్ణుమూర్తి (వజ్రపుకొత్తూరు), ప్రధాన కార్యదర్శిగా పంచాది గోవింద రాజులు (పొందూరు), సంయుక్త కార్యదర్శిగా కె.కె.రామిరెడ్డి( టెక్కలి), కోశాధికారిగా ఎన్.దాలవ్పన్న(నంతబొమ్మాళి), ఉపాధ్యక్షులుగా జగన్నాథ గౌడో (పలాస), సింగిపురం మురళి (పోలాకి), రోణంకి మోహనరావు(పాతపట్నం), నాగ్ వంశపు సురేష్ (వజ్రపుకొత్తూరు), కార్యదర్శులుగా బొడ్డేపల్లి రామకృష్ణ (నందిగాం), మెట్ట రాంబాబు (నరసన్నపేట), కొయ్య పద్మనాభ రెడ్డి (ఇచ్ఛాపురం), మురిపాల జగన్నాథం(కవిటి) ఎన్నికయ్యారని చందనరావు తెలిపారు.



# నీటి కష్టాలు తీర్చిన ఈశ్వరరావు



**వజ్రపుకొత్తూరు, నవంబర్ 24 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం పంచాయతీలో అంగన్ వాడీ పిల్లలకు, సచివాలయ సిబ్బందికి చుట్టుపక్కల ప్రజలకు ఏర్పడిన నీటి కష్టాలను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు తీర్చారు. సచివాలయ ప్రాంగణంలో గతంలో బోరు వేసినా దాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న ఆయన ఆ బోరుకు చేతి పంపును ఆదివారం అమర్చారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## ఎయిర్‌పోర్టును వ్యతిరేకిస్తున్నాం

**మందస, నవంబర్ 24(వార్త):** ఎయిర్‌పోర్టును వ్యతిరేకిస్తూ రాంపురం పంచాయతీ మీలగంగువాడలో ఆదివారం సమావేశం జరిగింది. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడానికి గ్రామ సంఘం ఏర్పాటు చేశారు. పలు తీర్మానాలను చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొమర వాసుదేవు, బత్తిని లక్ష్మణ్, తామాడ తుంబనాథం, జుత్తు గున్నయ్య, దున్న సురేష్. చిత్త గున్నయ్య, సర్పంచ్ పొట్టి ధర్మారావు, రమేష్, కార్మిక, కర్షక సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆ నలుగురు ట్రస్టు 'పాపారావు' రక్తదానం

**మందస, నవంబర్ 24(వార్త):** ఆ నలుగురు ట్రస్టు వ్యవస్థాపకుడు పిచ్చుక పాపారావు రక్తదానం చేశారు. శశిప్రియ అనే చిన్నారి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన రక్తదానం చేసి ఆదుకున్నారు. ప్రతీ నెలా సభ్యులతో కూడా రక్తదానం చేయించి అందిస్తున్నారు. పాపారావుకు స్థానికులు అభినందనలు తెలిపారు.



## శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ మహాసభలు




**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6, 7,8,9 తేదీల్లో నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. విద్య వ్యాపారంగా మారిందని, వైద్యం అందరికీ అందడం లేదని వాపోయారు. మహాసభలకు పెద్ద ఎత్తున యువత కదలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అరవింద్, కార్యదర్శిగా సాంబశివ రాజు, ఉపాధ్యక్షులుగా కర్ణవీరుడు, ఆమోష్, సహాయ కార్యదర్శులుగా రాము, వాసు, కోశాధికారిగా శ్యామ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు, క్రాంతి, వెంకటరమణ, హరి, రామారావు, రాజారావు, ఢిల్లీశ్వర రావు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా రైతు శిక్షణ, విస్తరణ కేంద్రం




**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** నరసన్నపేటలోని దేశవానిపేట పశువైద్య ఏడీ కార్యాలయ ప్రాంగణంలో రైతు శిక్షణ, విస్తరణ కేంద్రం భవనం నిరుపయోగంగా ఉందని పాడి రైతులు వాపోతున్నారు. ఆరేళ్ల క్రితం ఈ భవనాన్ని రూ.60 లక్షలతో నిర్మించారు. ఈ భవనం వినియోగంలోకి రాకపోవడంతో కిటికీలు పాడవుతున్నాయి. స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయి. పశువైద్యాధికారులు ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో సూర్య నమస్కారాలు

**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** నరసన్నపేటలోని ఉషఛాయా సహిత సూర్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో సూర్య నమస్కారాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జోస్యుల సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ కార్తీక మాసం ఆదివారం నవమి సందర్భంగా ఈ కార్యక్రమాలను చేపట్టారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మద్యం సీసాలతో ఒకరి అరెస్టు

**సారవకోట, నవంబర్ 24(వార్త):** మద్యం సీసాలతో కెల్లవలస గ్రామానికి చెందిన పొట్నూరు వెంకటరమణను సారవకోట పోలీ సులు శనివారం అరెస్టు చేశారు. గ్రామంలోని పాన్‌షాప్‌లో మద్యం అక్రమంగా విక్రయిస్తుండడంతో మద్యం సీసాలను స్వాధీనం చేసు కుని అరెస్ట్ చేశామని ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. మద్యం అక్ర మంగా తరలించిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.





## ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల సవరణలు, చేర్పులు-మార్పులు చేపట్టేందుకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌ను ఎలక్షన్ రిటర్నింగ్ అధికారిణి ఎం.లావణ్య పరిశీలించారు. ఆదివారం ఆమె నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు అభ్యర్థన మేరకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## విద్యార్థులకు గణిత టాలెంట్ పరీక్షలు



**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** చిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన గణిత టాలెంట్ పరీక్షల్లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నా రని నిర్వాహకుడు బి.కేశవరావు తెలిపారు. ఆదివారం నరసన్నపేటలోని బోర్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో గణిత పోటీ పరీక్షలను నిర్వహించామన్నారు. ఇటీవల మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేత లకు ఈ పరీక్షలను చేపట్టామని తెలిపారు.

## పందెంకోళ్ల వేలం



**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** నరసన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన పందెం కోడిపుంజుల వేలంపాటలో రూ.25,560 ఆదాయం వచ్చి నట్టు ఎస్ఐ సీహెచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇటీవల కోళ్ల పందెం కేసులో 8 కోళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వేలంలో సుమారు 30 మంది పాల్గొన్నారు. వీరిలో ఐదుగురు పందెం కోళ్లను కైవసం చేసుకున్నారు.

## ఇసుక అక్రమ తరలింపు వైసీపీ నేతల ఘనతే

**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** ఇసుక అక్రమ తరలింపు వైసీపీ నాయకుల ఘనతేనని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఆదివారం వారు నరసన్నపేట టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల వైసీపీ నేతలు మాట్లాడిన వైనంపై స్పందించారు. జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడిన తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంటే, దానిని సహించలేక ఇటువంటి ఆరోపణలు చేస్తు న్నారన్నారు.



# ఎయిర్‌పోర్టు పేరిట భూ మాయాజాలం

**కాశీబుగ్గ, నవంబర్ 24(వార్త):** ఎయిర్‌పోర్టు పేరిట భూసేకరణ మాయాజాలానికి ప్రభుత్వం పాల్పడు తోందని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ఆరోపించారు. పలాస సూదికొండలోని పార్టీకార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మందస మండలం బేతాళపురం, బిడిమి లక్ష్మీపు రం,రాంపురం, వజ్రపు కొత్తూరు మండ లం చీపురుపల్లి మెట్టూరులో ఎయిర్‌పోర్టు కోసం భూములను గుర్తి స్తున్నారన్నారు. 1400 ఎకరాల భూసే కరణతో ఉద్దానం ప్రజలకు ఏం ఉప యోగం అన్నారు. ఉద్యోగాలు వస్తా యని భ్రమింపజేసిచ, ప్రజాభిప్రాయం సేకరించకుండా, మార్కింగ్ చేయడం



సరైన పద్ధతి కాదన్నారు. ఉద్దానం అభి వృద్ధికి వ్యవసాయ ఆధారిత పరిశ్రమ లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశా రు. అభివృద్ధి పేరుతో చేస్తున్న విధ్వం సానికి వ్యతిరేకంగా తాము పోరాడుతు న్నామన్నారు. తీరప్రాంతాన్ని కాపాడు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, మురు గుంట తాతారావు, మురిపింటి దాల య్య, సవర బంగ్లాకుమార్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విప్ అశోక్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు



**మందస, నవంబర్ 24(వార్త):** ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించి, జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన ఇచ్ఛాపు రం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను తెలుగుదేశం పార్టీ మందస మండల నాయకులు సన్మానించారు. మందస మండలంలోని జాతీయ రహదారిపై వెళ్తున్న ఆయనకు బాలిగాం హైవే వద్ద వారు ఘనంగా స్వాగతం పలికి, దుశ్శాలువతో సత్కరించారు. పుష్పగు చ్ఛంతో అభినందించారు. పార్టీ మండ ల అధ్యక్షుడు భావన దుర్యోధన ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, జిల్లా అధికారి ప్రతినిధి దాసరి తాతా రావు, పిడిమందస ఎంపీటీసీ సభ్యుడు వాయలపల్లి మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, మామిడి తాతారావు, గున్న రామారావు తదితరులు పాల్గొన్నారు.

**స్వాగతం పలికిన వజ్జ**

**కాశీబుగ్గ:** ప్రభుత్వ విప్‌గా బాధ్య తలు చేపట్టి మొట్టమొదటిసారి జిల్లాకు విచ్చేసిన బెందాళం అశోక్‌కు పలాస టోల్‌గేట్ వద్ద టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఏపీ ట్రేడ్ ప్రమో షన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూ రావు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

ఆయన వెంట జిల్లా గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్, దువ్వాడ హేమబాబుచౌదరి, సప్ప నవీన్, యవ్వారి మోహన్, కొరి కాన శంకర్, సాసుమాన చంద్రమౌళి, డొక్కరి శంకర్, నిరంజన్, పలువురు దేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# మాలల గర్జనను విజయవంతం చేయండి

**వంగర, నవంబర్24(వార్త):** ఈనెల 29న శ్రీకాకుళంలో, డిసెంబర్ 8న విశాఖలో జరగనున్న మాలల గర్జనను విజయవంతం చేయాలని దళిత బహు జన సంఘాల జేఏసీ నాయకులు పిలు పునిచ్చారు. ఆదివారం వారు వంగర బస్టాండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా దళిత బహుజన జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షులు మజ్జి గణపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దళితులను విభజించి రాజ్యాధికారానికి అడ్డుగోడలు నిర్మి స్తోందని తీవ్రంగా విమర్శించారు. బడుగు, బలహీనుల అభ్యున్నతి కోసం, భారత రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందించాలనే ధ్యేయంతో రాజ్యాంగాన్ని అంబేడ్కర్ రూపొందించా రన్నారు. నేటి పాలకులు కుటిల రాజ కీయాలతో బడుగు, బలహీన వర్గాల మధ్య అనైక్యతను ఏర్పరిచి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 1100 పైబడి షెడ్యూల్ కులాలు ఉన్నాయని, దళితు లను విడగొట్టి, బలహీనపరచాలనే దుర్బుద్ధితో కేంద్ర ప్రభుత్వం విభజన అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిందని, దీనిని దళితులందరూ కూడా ఐక్యమ త్యంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దళితసేన రాష్ట్ర కార్యదర్శి ఎం.గణపతి రావు మాట్లాడుతూ రాజ్యాంగంలో 341 ప్రకారం షెడ్యూల్ కులాలు, తెగల జాబితాను వర్గీకరించే అధికారం



రాష్ట్రాలకు లేదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉందన్నారు. రిజర్వేషన్ పార్లమెంట్ పరిధికి సంబంధించిందని పేర్కొన్నారు. ఈనెల 29న ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఉదయం10 గంట లకు శ్రీకాకుళంలోని ఏడు రోడ్ల జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ డిసెంబర్ 8న చలో విశాఖ, ఉత్తరాంధ్ర మాలల గర్జన మధ్యాహ్నం 2 గంటలకు సిరిపురం దగ్గరలో గల గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమాలకు మాల మహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, మాజీ పార్లమెంట్ సభ్యు లు జీవీ హర్షకుమార్, ప్రముఖ సామా జికవేత్త మల్లేపల్లి లక్ష్మయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్, మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఉప్పు లేటి దేవీప్రసాద్, ప్రముఖ అంబేద్కర్ వాది పీఎస్ఎన్ మూర్తి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన దళిత నేతలు, ఉత్త రాంధ్రకు చెందిన మాల నాయకులు, మహిళా నేతలు కార్యకర్తలు హాజరవు తారని వివరించారు. సామాజిక న్యాయ పోరాట సమితి డివిజనల్ అధ్య క్షుడు చిత్తిరి గంగులు మాట్లాడుతూ శ్రీకాకుళం విశాఖలో జరుగుతున్న మాలల గర్జనను జయప్రదం చేయడా నికి మాలలంతా అధిక సంఖ్యలో హాజ రు కావాలని పిలుపునిచ్చారు. దళిత ఐక్య వేదిక మండల అధ్యక్షుడు ద్రు. రాంబాబు మాట్లాడుతూ దళితులంతా ఏకతాటిపై నడిచినప్పుడే దళిత వర్గాలు రాజ్యాంగ ఫలాలు పొందుతారని స్పష్టం చేశారు.

దళిత సేన మండల అధ్యక్షుడు కారు రామారావు, దళితుల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. బహు జన ఐక్యవేదిక వంగర మండల అధ్య క్షులు టి.సింహాచలం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా దళితుల అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. దళితులకు రావాల్సిన నిధు లను ప్రభుత్వం సక్రమంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో దళిత బహుజన సంఘ నాయ కులు ఎం.రాంబాబు, చిన్న, రాజు, అప్పన్న, జమ్మయ్య, బుజ్జి, మహిళా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పలాసలో ఓపెన్ యూనివర్సిటీ నెలకొల్పాలి

**పలాస, నవంబర్ 24(వార్త):** కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి పలాస ప్రాంతంలో ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ నాయకులు మద్దిల వినోద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కి పదో షెడ్యూల్లో ఉన్న ఆస్తుల పంపకం నేటివరకు జరగలేదన్నారు. దీంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు విశ్వవిద్యాలయం తరలించలేదన్నారు. విద్యాపరంగా వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా యువత సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుని స్తోమత లేదని వాపోయారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పలాస సమీపంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



# ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



**పలాస, నవంబర్ 24(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల ఎస్‌బీవైఎస్‌ఎం డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ 76వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రవీణకుమారి ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఎన్‌సీసీ పతాకావిష్కరణ చేశారు. ఎన్‌సీసీ ఆవిర్భావం గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల వివిధ విన్యాసాలు, ఎన్‌సీసీ విద్యార్థుల పిరమిడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌సీసీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను ప్రిన్సిపాల్ అందించారు. రామకృష్ణాపురం పవర్ గ్రిడ్ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.2500, ద్వితీయ బహుమతి రూ.2000, తృతీయ బహుమతి రూ.1500, ప్రత్యేక బహుమతి రూ.1500 అందజేశారు. అంబేద్కర్ యూనివర్సిటీలో నిర్వహించిన యువ ఉత్సవ్‌లో భాగంగా సైన్స్ మేళాలో ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంటర్ కాలేజ్‌మీట్ యోగాసన చాంపియన్‌షిప్ ద్వితీయ బహుమతి విద్యార్థినులకు అందజేశారు. శ్రీకాకుళం రిమ్స్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టేకర్ రాజు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 యూనిట్ 3 పీవోలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోహనరావు దాతృత్వం



మందస, నవంబరు 24(వార్త): మందసలోని కొత్తవీధికి చెందిన పట్నాల మోహనరావు ఆచారి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఆయన అమెరికాలో ఉంటూ మందస అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషిస్తున్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చినా.. ప్రత్యక్షంగానో, పరోక్షంగా సాయం చేయడంలో ముందుంటారు. మందసలోని పొందర వీధికి చెందిన 11ఏళ్ల విద్యార్థి పొందర ధనుష్ గుండె సమస్యతో బాధపడుతున్నారు. శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన ధనుష్ గుండెకు రంధ్రం ఏర్పడడంతో హార్ట్ సర్జరీ అవసరమైంది. ఈ సమస్యను 'జాతీయవార్త' ప్రచురించడంతో దాతలు స్పందిస్తున్నారు. ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి కూడా మానవత్వం చాటుకున్నారు. ధనుష్ ఆపరేషన్‌కు రూ.25వేలను తన వంతుగా అందజేశారు. ఆయనకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# శిథిలావస్థలో వంశధార నివాస గృహాలు



**నరసన్నపేట, నవంబర్ 24 (వార్త):** నరసన్నపేటలో ఒకప్పుడు ఎంతో సందడిగా ఉన్న వంశధార కార్యాలయ ఆవరణ నేడు వెలవెలబోతుంది. నాడు వంశధార కార్యాలయంలో పనిచేసిన ఉద్యోగులు నివాసం ఉండేందుకు క్వార్టర్లు నిర్మించారు. కాలక్రమేణా ఈ క్వార్టర్స్‌ల్లో ఎవరూ లేకపోవడంతో మూలకు చేరుకున్నాయి. నేడు ముళ్ల కంపలతో శిథిల స్థితికి చేరుకున్నాయి. విష సర్పాలు సంచరించే ప్రాంతంగా మారిపోయింది. కనీస పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణం అని స్థానికులు పేర్కొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటా

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, నవంబర్ 24(వార్త):** అగ్నిప్రమాదంలో పంట కోల్పోయిన రైతులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు. నరసన్నపేట మండ లం కిల్లాం, పోలాకి మండలం కొల్లివ లస తెలిసిందే. సంబంధిత రైతులను ఆదివారం ఎమ్మెల్యే.. పరామర్శించి అగ్ని గోవిందరావు, భైరి సింహాచలం, భైరి నర్సునాయుడు, మెండ రాజారావు, మెండ వాసు, మెండ పద్మను పరామర్శించి ధైర్యం చెప్పారు.

కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మిరియా పల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కర రావు, సర్పంచ్ ఆర్‌బీ రామన్న, భైరి సుందరరావు, సాధు రాజున్నాయుడు, పొదిలాపు వేణుగోపాలరావు, ధర్మాన గణపతిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## ఈ నెలాఖరు వరకే మడ్డువలస నీరు

**వంగర, నవంబర్ 24(వార్త):** మడ్డువలస ప్రాజెక్టు కుడి కాలువల ద్వారా ఈ నెలాఖరు వరకే నీరు ఇస్తామని ప్రాజెక్టు ఏఈ నితిన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది రబీ పంటలకు మడ్డువలస జలాశయం నుంచి నీరు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో కుడికాలువ ద్వారా రైతులకు రబీ పంటలకు నీరు విడిచిపెట్టనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోపు ప్రాజెక్టు దిగువ గ్రామాల్లో రైతులు.. అవసరం మేరకు నీటిని చెరువుల్లో నింపుకోవాలని సూచించారు. ఇప్పటికే అపరాలు పంటలకు నీరు విడిచిపెట్టామని, ఇంకను పంటలకు అవసరం ఉంటే ఈ నెలాఖరు లోపు వినియోగించుకోవాలని కోరారు.

## కోదండ కృష్ణకు సన్మానం



**సోంపేట, నవంబర్ 24(వార్త):** అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం కార్తీక మాస వన మహోత్సవం కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఆదివారం జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన అగ్నికుల క్షత్రియ కుటుంబ సభ్యులందరూ ఒకే వేదికపై వచ్చి ఘనంగా వనభోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, అగ్నికుల క్షత్రియ గౌరవాధ్యక్షుడు రెయ్యి కోదండకృష్ణను సోంపేట మండలం మామిడిపల్లి గ్రామ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాతిని కృష్ణమూర్తి మాస్టర్, బొడ్డు కోదండరావు, శేరు తాతారావు, లక్కోజీ శాంతారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి



**సారవకోట, నవంబర్ 24(వార్త):** ప్రజలు తమ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలని సారవకోట ఎస్ఐ అనిల్‌కుమార్ సూచించారు. ఆదివారం ఆయన సారవకోట మండలంలోని గొర్రిబంద గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి బ్యాంకు ఖాతా నంబర్, ఓటీపీ అడిగి ప్రజల ఖాతాలను ఖాళీ చేస్తున్నారని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు బ్యాంకు ఖాతా నంబర్, ఓటీపీ అడిగితే చెప్పవద్దని తెలిపారు.

## ఆకట్టుకున్న సుదీక్ష నృత్యం

**సోంపేట, నవంబర్ 24(వార్త):** యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా హరిపురంలో ఆదివారం నిర్వహించిన మహాసభల్లో సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని, కూచిపూడి నర్తకి మాల్యాడ సుదీక్ష ప్రదర్శించిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. అమరావతి పాటతో పాటు శ్రీకాకుళం ఉద్యమ గీతాలు ప్రదర్శించింది. డీఈవో తిరుమల చైతన్య, ఇతర ప్రముఖుల నుంచి ఉత్తమ ప్రదర్శనా అవార్డు అందుకుంది.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## అయ్యప్ప భక్తులకు శుభవార్త

* 1 నుంచి సిక్కోలు టు కొల్లంకు ప్రత్యేక రైలు
* రైలు మంజూరయ్యేలా కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
* హర్షం వ్యక్తం చేసిన జిల్లాకు చెందిన అయ్యప్ప భక్తులు

**శ్రీకాకుళం, నవంబర్ 24 (వార్త):** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శ్రీకాకుళం నుంచి నేరుగా శబరిమల (కొల్లం) వరకు ప్రత్యేక రైలు సర్వీసును డిసెంబరు 1 నుంచి రైల్వే శాఖ నడపనుంది. ఈ రైలు జనవరి 19 వరకూ ప్రతి ఆదివారం బయలుదేరుతుంది. అయ్యప్ప భక్తులు ఇటీవల కేంద్ర పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి రైలు సదుపాయంపై కోరారు. దీంతో ఆయన రైల్వే అధికారులతో సంప్రదించి రైలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ రైలు మంజూరు చేసినందుకు రైల్వే అధికారులకు కేంద్ర మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అయ్యప్ప భక్తులు ఈ రైలును వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను..
# పోరాటాలతోనే కాపాడుకోవాలి




* జనవరి 5 నుంచి కాకినాడలో స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు * యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు
* వ్యవస్థ కోసం సంఘాలు అవసరం * జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య * హరిపురంలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు * ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు * పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయులు

**మందస, నవంబరు 24(వార్త):** ప్రభుత్వ రంగ సంస్థలను పోరాటాలతోనే కాపాడుకోవాలి.. ఆ దిశగా యూటీఎఫ్ నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేసింది.. ఎన్నో విజయాలు సాధించిందని.. అని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. మందస మండలం హరిపురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం యూటీఎఫ్ స్వర్ణ ఉత్సవ జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని బొడ్డేపల్లి మోహనరావు ఆవిష్కరించగా, ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని బమ్మిడి కృష్ణారావు, యూటీఎఫ్ పతాకాన్ని ఎన్.తవుడు ఆవిష్కరించారు. అనంతరం హరిపురం ఉన్నత పాఠశాల ఆవరణ నుంచి హరిపురం మెయిన్ రోడ్ మీదుగా రట్టి రోడ్డు జంక్షన్ అక్కడ నుంచి హరిపురం బస్టాండ్, బస్టాండ్ నుంచి ఉన్నత పాఠశాల వరకు ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎల్ఐసిలో 27 కోట్ల మంది పాలసీ దారులు ఉంటే రూ.38 లక్షలు కోట్లు ఆస్తులు ఉన్నా ఎల్ఐసిను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం చూసిందన్నారు. ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు పోరాటం చేసి కాపాడుకుంటున్నారన్నారు. ఆర్టీసీ సంస్థను కాపాడేందుకు ఆర్టీసీ కార్మికులు పోరాటం చేస్తున్నారని చెప్పారు. అదే విధంగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జీవో నెం 117 తీసుకు వచ్చి మొండిగా వెళ్ళి రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలను అస్తవ్యస్తం చేసిందన్నారు.

### యూటీఎప్.. వ్యవస్థ కోసం ప్రయత్నం చేస్తోంది

ప్రభుత్వ విద్యా బలోపేతం చేయడం, వ్యవస్థ కోసం ప్రయత్నం చేస్తూ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో యూటీఎఫ్ విజయం సాధించిందని జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానంతో పాటు ఆట పాటలు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. సమస్యలు పరిష్కారానికి పోరాటం ఒక ఆయుధం అన్నారు. కార్యక్రమంలో పురుషోత్తం నాయుడు, జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, సబ్ రిజిస్ట్రార్ కంచరాన రోహన్ కుమార్, కొంచాడ జగ్గన్న, మట్ట ఖగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణ రథ సారధులుగా బాధ్యతాయుతమైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డిప్యూటీ విద్యాశాఖాధికారి పి.విలియమ్స్, యూటీఎఫ్ నాయకులు గొంటి గిరిధర్, చౌదరి రవీంద్ర, సిఐటియు జిల్లా కార్యదర్శి తేజేశ్వరరావు, గుంట కోదండరావు, గున్న రమేష్, ఎల్.వెంకటాచలం, గోరు కుమారస్వామి, బల్ల చిట్టిబాబు, దాసరి ఈశ్వరరావు, సార భాస్కర్ రావు , జగదీష్ బడిత్య, సోమేశ్వర రావు, మురళీ కృష్ణ, కె.మాధవరావు, పి.కొండలరావు, డి.మాధవరావు, ఎస్.పద్మిని, ఎస్ స్వప్న, కె మంజుల, ప్రియాంక మహారణ, గున్న రమణబాబు, శ్రీనివాసరావు, ఎల్ రాజారావు, శ్రీహర్ష, సంతోష్, రాజు, జగన్మోహన్రావు, చక్రధరరావు, మజ్జి రంగారావు, గోపాలకృష్ణ, కిరణ్, మంజుల, రేణుక, తులసి, రామారావు, సిటు, ఎస్ఎఫ్ఐ నాయకులు, పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.















Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546